CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర కృప

దక్షిణామ్నాయ

శ్రీ శృంగేరీ శారదా పీఠము వారి యాజమాన్యమున వెలువడు

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి 28	వెల రూ॥ 1-50 అక్టోబరు 1988 సం॥ చందా రూ॥ 15/- లు	సంచిక 2

విభవనామ సం॥ర భాద్రపద - ఆశ్వయుజ (శకాబ్ది ౧౯౧౦)



చాతుర్మాస్య దీక్షను స్వీకరిస్తూ వ్యాసపూజ చేయుచున్న

శ్రీ జగద్గురు అభినవ విద్యాతీర్థ మహాస్వామి శ్రీచరణులు

©Sri Vidyabharathi Book Centre, Sringeri

శ్రీ జగద్గురు భారతీతీర్థస్వామి శ్రీచరణులు

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఈ సంచికలో

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత సౌందర్యలహరి	1
శ్రీ జగద్గురు అభినవ విద్యాతీర్థ మహాస్వామి చరణుల ఉపదేశము	2
శ్రీ జగద్గురు భారతీతీర్థస్వామి చరణుల ఉపదేశము	6
శంకర విజయధ్వజము	8
ముండకోపనిషద్వివరణము	13
మనమూ - మన మతమూ	16
వివేక చూడామణి	22
జపం	26
పంచాంగ విశేషములు	30

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-0. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర కృప

దక్షిణామ్నాయ

శ్రీ శృంగేరీ శారదా పీఠము వారి యాజమాన్యమున వెలువడు

ఆధ్యాత్మిక మాసపత్రిక

సంపుటి 28	శంకర శ్శంకర స్సాక్షాత్ వ్యాసో నారాయణో హరిః	సంచిక 2

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత

సౌందర్య లహరి

శ్లో॥ కిరంతీ మంగేభ్యః కిరణ నికురుంబామృత రసం
హృదిత్వా మాధత్తే హిమకరశిలామూర్తి మివయః।
స సర్పాణాం దర్పంశమయతి శకుంతాధిప ఇవ
జ్వర ప్లుష్టాన్ దృష్ట్యాసుఖయతి సుధాధార సిరయా 20

తాత్పర్యము : తల్లీ ! చరణాది సర్వ అవయవములనుండి ప్రసరించుచున్న కిరణముల సమూహమునుండి అమృతమును వర్షించుచున్న చంద్రకాంత శిలా శిల్ప రమణీయమూర్తిగా నిన్ను ఏ సాధకుడు హృదయమున నిల్పుకొని ధ్యానించుచున్నాడో - ఆ సాధకుడు పతులకు ప్రభువైన గరుత్మంతునివలె సర్పముల దుర్ధర్షమైన విషమును శాంతిపజేయుచున్నాడు. సర్వ సర్ప విష బాధలను పోగొట్టుచున్నాడు. జ్వరతీవ్రతతో తాపమును పొందుచున్నవారికి అమృతమును ధారగా స్రవించుచున్ననాడీ యుక్తమైన శీతలమైన చూపుచేతనే జ్వర బాధను తొలగించి సుఖానుభవమును కలిగించుచున్నాడు.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ జగద్గురు అభినవ విద్యాతీర్థ మహాస్వామి చరణుల ఉపదేశము

ధ్యానము

[గత సంచిక తరువాయి]

ఆరోగ్యంగా ఉన్న సమయంలో ధ్యానించవచ్చా లేదా అనే విషయం వైయక్తికం. శారీరక క్షమతపై, సాధారణ ఆరోగ్య పరిస్థితులపై ఆధారపడిన విషయమది. ధ్యానమందు ప్రగతిని సాధించిన వారు ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు ఎటువంటి పరిస్థితులలోనైనా ధ్యానమందు నిమగ్నులు కాగలరు. కాని ప్రారంభ దశలో నున్నవారు ఆరోగ్యము సక్రమంగా ఉన్నప్పుడే ధ్యానము గురించి ఆలోచించుట మంచిది. ధ్యానంలో ఎంత ఎక్కువగా మనస్సును లగ్నం చేస్తామో అంత ఎక్కువ ఫలితం లభిస్తుంది. అందే దాని అర్థం మనస్సుపై భారాన్ని పెంచి ఆనారోగ్యానికి గురి చెయ్యమని కాదు. అనుభవజ్ఞులైన వారు గంటల తరబడి ధ్యానంలో గడపగలరు. అయితే అనుభవం లేని వారు గంటల తరబడి ధ్యాననిమగ్నులైతే, చేదు అనుభవమే మిగులుతుంది. దానికి తోడు తలనొప్పి కాని మరో నొప్పి కాని మిగలవచ్చు.

నిర్గుణ ధ్యాన సమయమందు ఒక విగ్రహమో, మంత్రమో అవసరంలేదు. ఆధ్యాత్మికానుభవం కలవారికి నిర్గుణధ్యానం చాలా చక్కగా సరిపోతుంది. నిర్గుణ బ్రహ్మ గురించి ధ్యానించుట నిర్గుణధ్యానం. నిర్గుణ ధ్యానం ద్వారా నిర్వికల్ప సమాధి స్థితిని పొందవచ్చు. ఆధ్యాత్మిక సాధనలో అత్యున్నతమైన ఈ స్థితిని పొందుటకు మార్గాలను పరిశీలించవచ్చు. మొదట మనస్సులో ఉత్పన్నమయ్యే ఆలోచనలకు, తనకు ఎటువంటి సంబంధము లేదని, ఆ తరువాత ఆలోచనలు, తాను వేర్వేరని తలపోయాలి. దాని ఫలితం రకరకాల ఆలోచనలు మనస్సులో ఉత్పన్నమగుట తగ్గుతుంది. తనకుతాను సత్ చిత్ ఆనంద స్వరూపమైన ఆత్మగా భావించుకుని ఆలోచనలను నియంత్రించుట మరో పద్ధతి. ఏ విధంగా

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నిర్గుణ ధ్యానం చేసేటప్పుడు, దేహము గురించి ధ్యాస ఉండదు. ఆ తరువాత ఆలోచనలను నియంత్రించుటతో, ఆలోచనలతో సంబంధము లేనంతన ఉత్తమమైన స్థితిని పొందవచ్చు.

ఒక్కొక్కసారి ధ్యానం చేయనప్పుడు శరీరము పులకింతలకు గురవుతుంది. దానికి అనేక కారణాలుండవచ్చు, శరీరం బలహీనంగా ఉంచవచ్చు. లేదా ఒక అజ్ఞాతశక్తి యొక్క ఆవిర్భావం కావచ్చు. లేదా కుండలినీశక్తి యొక్క ప్రభావం కావచ్చు. ఏదైనా దానిని గురించి పట్టించుకోకుండా ధ్యానాన్ని కొనసాగించాలి. ధ్యానాన్ని ప్రశాంత వాతావరణంలో చేయాలి.

ధ్యానం ఆసనంపై ఆసీనులై చేయటం మంచిది. భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానులు ఇలా అన్నారు.

చెలాజిన మృగోత్తరమ్ జింక చర్మాన్ని, దర్భలతో తయారు చేసిన చిరుచాపపై పరచి దానిపై వస్త్రాన్ని పరచి దానిపై కూర్చొని ధ్యానం చేయవచ్చు. ధ్యానసమయంలో వీపు; మెడవంచి కూర్చోకూడదు.

కొంతమంది ధ్యానం చేయాలని తలపోసినా, చేయలేక వదలిపెడ్తున్నామంటారు. వాస్తవానికి అది సత్యంకాదు. అలా అనే వారి జీవితాలను నిశితంగా పరిశీలిస్తే, వారు ధ్యానానికి అంతగా ప్రాముఖ్య మివ్వటం లేదనే విషయం స్పష్టమవుతుంది. నిద్రకు, ఆహారానికి, ఉద్యోగానికి, విశ్రాంతికి, వినోదానికి, వారిచ్చే ప్రాధాన్యం ధ్యానానికిచ్చే ప్రాధాన్యం కంటె ఎక్కువ. ఉద్యోగం ముఖ్యమైంది ధ్యానం సంగతి అంతే. ధ్యానం చేయాలని కూర్చున్నప్పుడు కూడ "ఇప్పుడు వేరే ఆలోచనను నా మనస్సులోనికి రానివ్వను. ప్రపంచంలో ఏమైనా జరగనీ-నాకు సంబంధించిన విషయమైనా కాకపోయినా నేను పట్టించుకోను. నా కిప్పుడు ధ్యానమే ముఖ్యం." అనే భావనతో కూర్చోవాలి. పూర్వజన్మలో ధ్యానం చేయని వారికి ఈ జన్మలో ధ్యానమందు మనస్సు లగ్నమగుట కొంచెం కష్టమే. కొంత వరకు ధ్యానము సభ్యసించిన ఈ జన్మలో సులభం. నదికి మొదటిసారి వెళ్ళిన వ్యక్తి ఈతకొట్టటం కష్టం కదా! కాని అభ్యాసం చేసినకొలది తేలిక అవుతుంది. ధ్యానం విషయంలోనూ అంతే.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

'లౌకికమైన ఆలోచనలను మనస్సులోనికి రానివ్వను' అనెది దృఢమైన నిశ్చయంతో ధ్యానం ప్రారంభిస్తే మంచిది.

వైరాగ్య భావం కలవారు లౌకికమైన ఆలోచనలను మనస్సులో ప్రవేశించ కుండా చూడగలరు. కాని విషయ వాంఛ కలవారికి అది కష్టమవుతుంది. వారు ధ్యానమునకు కూర్చున్నప్పుడు విషయములే మనస్సులో మెదుల్తాయి. ఒక్కొక్క సారి వైరాగ్య భావమున్నా ధ్యానం కష్టం కావచ్చు. వైరాగ్య భావన సహజం గానే ధ్యానానికి తోడ్పడినా, పూర్వజన్మయందు ధ్యానమను. అభ్యసించనందున యిప్పుడు కష్టం కావచ్చు.

ధ్యానం విషయంలో ప్రయత్నం విఫలమైనప్పుడు నిరుత్సాహపడటం, విసుగు చెందటం మంచిదికాదు. మనకి మనమే అడ్డుపెట్టుకున్నట్లు అవుతుంది. లౌకిక ప్రపంచంలో పెద్దగా పనికిరాని పట్టా సంపాదించుకోటానికి కొన్ని సంవత్సరాలు కళాశాలకు హాజరు కావాలి, నియమాలు పాటించి చదువుకోవాలి, ఆటు వంటప్పుడు, లౌకికమైన పట్టాకంటె ఎన్నోరెట్లు విలువైనదీ, ఉత్తమమైనదీ, అయిన ధ్యానం చేయటానికి ఎంత శ్రమించాలి! పట్టా (డిగ్రీ) సంపాదించటానికి పడే కష్టంలో ఎన్నోవంతు కష్టం ధ్యానం కోసం భరిస్తున్నారు? కాని ధ్యానం చేసేటప్పుడు విసుగుపుట్టదేమని మాత్రం చెప్పగలరు. అందువలన అలా అనటం ఎంతవరకు సమంజసమో మనమే ఆలోచించవచ్చు. యోగ సూత్రాలలో పతంజలి ముని యిలా అన్నారు.

సతు దీర్ఘకాలనైరన్తర్య సత్కారాసేచితో దృఢభూమిః।

(చిత్తపట్టితో, అంతరం లేకుండా దీర్ఘకాలం అభ్యసిస్తే ఉత్తమ స్థితిని పొందవచ్చు.) కొద్ది రోజులలో లేదా కొద్ది నెలలో ధ్యానం చేయుట వీలైన పతంజలి ఆ విధంగా చెప్పవలసిన అవసరం లేదు కదా!

ధ్యానం అలవాటయిన వారికి కూడ ఒక్కొక్కసారి కుదిరి నట్లు మరొక సారి కుదరకపోవచ్చు. దానికి అనేక కారణాలు ఉండవచ్చు. అనారోగ్యం, మితిమీరిన ఆహారం, సోమరితనం, బాధలు, కోర్కెలు మొదలైనవి కొన్ని

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

కారణాలు. ఈ అవాంతరాలను మనం ప్రయత్న పూర్వకముగా తొలగించు కొనిన ధ్యానం సులభమవుతుంది. కొంత ప్రయత్నం తరువాత కూడ ధ్యానం కష్టమైతే, విసుగు చెందకుండా, బాధపడకుండా మళ్ళి మళ్ళి ప్రయత్నించటమే మనం చేయవలసిన పని. అయితే మన మార్గంలో ఏర్పడిన అడ్డంకి మరీ కఠిన మైనదైతే, గురువు నాశ్రయించి ఆయన మార్గదర్శనం ద్వారా అడ్డంకులను అధిగమించాలి. ప్రాతఃకాలం-సూర్యోదయానికి కొద్దికాలం ముందు - సాయం కాలం - సూర్యాస్తమయానికి కొద్దికాలం తరువాత - మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఆ సమయాలలో ధ్యానం చేయటానికి ప్రయత్నం చేయటం మంచిది.

ధ్యానం ద్వారా కోర్కెలను జయించవచ్చా అని అని కొందరు ప్రశ్నిస్తుం టారు. ధ్యానమునందు ఉన్నత స్థితియైన సమాధి స్థితిని పొందినవారు కోరికలను ధ్యానం ద్వారా నిర్మూలించుకొనగలరు. కాని ఇతరులకు అవి సాధ్యపడని విషయం. ధ్యానం చేయని సమయంలో లౌకికమైన విషయములే వానిని వెంటాడు తుంటాయి. కొంటి ధ్యానంవలన సాధించిన విషయములు కూడ పనికిరాకుండా పోతాయి. అందువలన ధ్యానం చేయనప్పుడు కూడ, విషయవాసనను తొలగించు కొనుటకై, విషయముల యందుగల దోషములను ఊహించుకొనవలె, విషయ ములు దుఃఖమునకు కారణములని భావించవలె. అప్పుడు వైరాగ్య భావముదయించ వచ్చు. వేదాంత శాస్త్రములను నిత్యమూ పఠించుచూ, మననము చేయుచూ, ఉండిన కోరికలను జయించివచ్చు. మహానుభావుల, ఋషులవంటి వారి సాంగ త్యము కూడ కోరికలను జయించుటకు తోడ్పడును.

మ న వి

శ్రీ శంకరకృప సంచిక సక్రమంగా అందని పాఠకులు ప్రకాశకుని విరునామాకు జాబు వ్రాయవలయును. —ప్రకాశకుడు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ జగద్గురు భారతీతీర్థ స్వామి చరణుల ఉపదేశము

[ఏప్రిలు 26, 1988 న మదరాసు నగరమందు చేసిన అనుగ్రహ భాషణము]

ధనవంతుడు తన సంపదను ఎట్టి పరిస్థితులలోను కోల్పోవటానికి ఇష్టపడడు. మరణానంతరం తన వెంట తన సంపద కూడ వస్తే బాగుండును అని భావిస్తాడు. అలా మరణానంతరం కూడ మన సంపద మన వెంట వచ్చే మార్గ మొకటుందని చెప్తే కొందరు ఆశ్చర్యపోవచ్చు. అదెలా సాధ్యం అని ప్రశ్నించవచ్చు. అయినా ఆ మార్గమేదో తెలుసుకుంటే తమకు లాభించవచ్చని ఆశను పెంచుకోవచ్చు. అలా సంపద వెంట ప్రత్యక్షంగా రాకపోయినా పరోక్షంగా వచ్చే మార్గముంది. సత్కార్యములకై వినియోగించబడిన ధనం, ఆపసరమున్న పేదవారికై వినియోగించబడిన ధనం, సద్వినియోగాన్ని పొందినందున మరణానంతరం 'లెక్క'కు వస్తాయి. దాబూ దర్పాన్ని ప్రదర్శించటానికి, లేదా చవకబారు ప్రచారాన్ని సంపాదించుకోటానికో ధనాన్ని వినియోగిస్తే అది సద్వినియోగమని పించుకోదు. సర్వసాధారణంగా అలాగే చేస్తుంటారు. తాము చేసిన దానానికి గుర్తింపు లభించాలని తాపత్రయ పడ్తుంటారు. వేదపండితులకో, దేవాలయ నిర్మాణానికో, జీర్ణదేవాలయ పునరుద్ధరణకో, లేక మరో ధార్మిక కార్యానికో ఆర్థిక సహాయాన్ని అందజేసినప్పుడు, మరణానంతరం కూడ దాని ఫలితం ఉంటుంది.

దానధర్మాల ఫలితం మరో జన్మలో కూడా ఎలా ఉంటుందో చెప్పటానికి ఒక కథ చెప్తుంటారు. ఒక పేదవాడు ఒక ధనవంతుని వద్దకు వెళ్లి దానం చేయమని కోరాడట. ఆ ధనవంతుడు మొండిచేయి చూపిస్తే, పేదవాడు ఇలా అన్నాడుట, క్రిందటి జన్మలో నీవు కూడ ఒక ధనవంతుడినే నని, కాని పేదవారికి ఏమాత్రం ఆర్థిక సహాయమందించనందున, తన ధనాన్ని ధార్మిక కార్యానికి ఉపయోగించకపోవటమున నీకీగతి పట్టిందీ అన్నాడట. ఈ కథ బోధించే విషయం మనందరికీ తెలిసినదే. ధార్మికమైన సంగతులకు వినియోగపరచిన సంపద

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వ్యర్థం కాదు. ఆ తరువాత కూడ అంటే పునర్జన్మ నెత్తినప్పుడు కూడ దాని ప్రభావం ఉంటుంది. ఆ విధంగా చేయనప్పుడు ధనం దుర్వినియోగమైనట్లే

ప్రతి వ్యక్తి తన జీవిత లక్ష్యాన్ని సాధించగలిగిందీ లేనిదీ, తన జీవితాన్ని సక్రమంగా గడిపిందీ లేనిదీ ఆలోచించుకోవాలి. ఆత్మవిమర్శ అవసరం. మనం గడుపుతున్న జీవితం, పెట్టుకున్న లక్ష్యం, స్వీకరించిన మార్గం సరి అయినవేనా అని ఆలోచించటం అత్యవసరం. శ్రీ శంకర భగవత్పాదులు అన్నట్లు కాలం అమితమైన వేగంతో గడిచిపోతుంది. కాని మానవుని ఆలోచనలు మాత్రం ఎక్కడివక్కడే ఉంటున్నాయి. కోర్కెలు మాత్రం విపరీతంగా పెరిగిపోతున్నాయి. అంతులేని ఈ కోర్కెలు వృద్ధాప్యంలో కూడ తగ్గటం లేదు. పెరుగుతున్నాయి. 'న జీర్ణో వయసేవ జీర్ణాః' (వయసు ఉడిగిపోవచ్చు. కోరికలు మాత్రం ఉడిగిపోవు.) అత్యాశాపరునికి ఎంత లభించినా తృప్తి ఉండదు. ముల్లోకాల సంపద లభించినా తృప్తి ఉండదు. 'న సంతుష్ట స్త్రిభిర్లోకైః। అజితాత్మా ప్రసాదితైః' అని చెప్పట మందుకే.

ధనవంతుని చుట్టూ పొగడ్తలు చేసేవారు చేరుతుంటారు. బెల్లం చుట్టూ చీమలు చేరినట్లే. ధనవంతుని సకల సద్గుణవంతునిగా వర్ణిస్తారు. ఆకాశానికి ఎత్తుతారు. వాస్తవానికి ఎటువంటి మంచి లక్షణాలు అతనికి ఉండకపోవచ్చు ఆ ధనవంతుడే తన యావదాస్తిని కోల్పోయినట్లయితే అతనిని గురించి ఎవరూ పట్టించుకోరు. అంతకుముందు అతనిని పొగడినవారు, ఇప్పుడు అతను కనపడినా తప్పించుకు తిరుగుతుంటారు. ధనం విషయంలోనే కాదు, అధికారం విషయంలోనూ అంతే. అధికారం ఉన్నన్ని రోజులూ ప్రతివాడూ చుట్టూ తిరుగుతాడు. అడుగులకు మడుగు లొత్తుతుంటారు. కాని అధికారాన్ని కోల్పోయిన మరుక్షణం ఎవడూ కొరగానివాడు అవుతాడు. అతనిని పట్టించుకోరు. ఒకవేళ కనపడినా చీత్కరించి ప్రక్కకు పోతారు. అందుకనే ఇతిహాసాలు, పురాణాలు మొదలైన ఉత్తమ సాహిత్యంలో ధర్మానుసరణ ఉత్తమమైన విషయంగా పేర్కొనబడింది. సర్వులకూ అనుసరణీయంగా చెప్పబడింది. తాత్కాలికమైన ఇహమొక్కటేకాదు, పరమైన పరలోకం కూడ బాగుపడునని సూచించబడింది. అదే మనం చెంత వచ్చే సంపద.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సనాతన ధర్మం వేదశాస్త్రాల ప్రామాణికతపై, నమ్మకంతో పైవమందు విశ్వాసంతో సత్కార్యములను చేయాలని చెప్పుంది. పాపకార్యాల వలన దుష్ఫలితాలు, సత్కార్యాల వలన సత్ఫలితాలు లభిస్తాయని కూడా చెప్తోంది. మనది ప్రాచీనమైన ఋషి సంప్రదాయం. ధర్మం మనకు ముఖ్యం. ఆ విషయాన్ని గుర్తు చుకుందాం. ఆ విలువలను కాపాడుదాం.

హరనమః పార్వతీపతయే హర హర మహాదేవ
జానకీకాంత స్మరణం జయ జయ రామరామ

శ్రీ శంకర గురు పరబ్రహ్మణే నమః

శంకర విజయ ధ్వజము

బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నశర్మ గారు

త్రయోదశ పర్వము - కృతి పర్వము

ఉత్తరార్ధము

(గత సంచిక తరువాయి)

శంకర యతిసార్వభౌముఁడు పద్మపాద వియోగం బనం భూసంచారము సేయ నేరకయో యన నోయన శృంగగిరియందే భీమసేను నెఱఁజాసిన ధర్మ రాజు నోనుఁడియు నయ్యుధిష్ఠిరుండు ఁడను సురేంద్రనందనుఁడు మాద్రేయు లుం గొనుచ నుంచుమన్నట్లు సురేశ్వరుఁడును హస్తామల కానందగిరులుం దనుం బరమ భక్తియుక్తులై సనేవింపఁ గొంత సంతసముతోఁ గాలముఁ గడపుచుం దెను. అప్పుడు తన తల్లి యల్లంబహార్యాంబ యాసన్న మరణావస్థయై తన్ను స్మరించుట న్నిజయోగశక్తికే నెఱింగి నింగి తెడువరిగ నరిగి నాయమ్మ స్వల గొని చాగిలి యెఱఁగి యాత్మసన్నిధిఁ దనకన్నమ్మకు దుఃఖముం దొలంచి సుఖముం దనరిం బరమపదప్రాప్తి నిశ్చింతఁ గావించెను. మఱియు

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

నాయంబ తనకుం బరమార్థ ముపదేశింపు మనఁగపిలుఁడు దన జననియైన దేవ
హూతికి సాంఖ్యంబుం బలె శంకరుఁడు స్వమాతకు శుద్ధాద్వైత తత్వము నుపదే
శించెను. అపుడా యార్యాంబ తన తనయునితో నిట్లనియె. ఓయి నాయనా!
నీవేమో నిర్గుణ బ్రహ్మసుసంధానమును బోధించుచున్నావు. నా ముగ్ధబుద్ధి కద్ది
యందని భ్రాంతిపడుగా నగపడుచున్నది. మఱి యాకారమువలెఁ బట్టేక
యున్నది. నాయట్టి యజ్ఞానురాలికి నిర్గుణ బ్రహ్మోపాసన యన్న నెంత దూరము?
నన్నుఁ గదతేర్ప నెంతుకేని నాయోగ్యతకుం దగినట్టు నెట్టన సగుణ బ్రహ్మ
మునే బోధింపుమని వేడెను. అప్పుడప్పరివ్రజిత పుంగపుండు చతుర్దశ భుజంగ
ప్రయాత వృత్తములచేత భగవంతుఁడగు భుజంగ భూషణుఁ బొగడెను. ఎట్లన;

శివభుజంగప్రయాత వృత్త భువనావళి

౧. అనాద్యంతమాద్యం పరం తత్త్వమర్ధం। చిదాకారమేకం తురీయం
త్వమేయమ్
హరిబ్రహ్మమృగ్యం పరబ్రహ్మరూపం। మనోవాగతీతం మహాశైవమీడే ॥

౨. ఎవి యాద్యంతంబులు లేకయుండా-నెసఁగు నాద్యమయి పరతత్వం
బెవియుఁ జిదాకారం బేనంబై - యెన్నఁగరాక తురీయుంబౌ
నెవి యజహరిమృగ్యంబై బ్రహ్మం - బేయున సద్రూపముగఁ దగున్
మవికి ఖ్యాతి కతీత శైవము - మహనీయము నెంతయు నెంతున్ ॥

౩. స్ఫటిక్ర్యాది శక్ర్యంత సింహాసనస్థం। మనోహారి సర్వాంగ రత్నాదిభూషమ్
జటాచంద్రగంగాస్థి సంపర్కమౌళిం। పరాశక్తిమిత్రం నమఃపంచవక్త్రమ్॥

౪. నిజాభ్ర్యాది శక్ర్యాత్మమహా - నిరుపమ సింహాసన భానున్
రజతాద్రి సదృగ్వర తన్వవయవ - రాజిత సదత్నకలాపున్
సుజటాజూట సరిత్ఫేనాయిత - సోమాంబుజ భవసుకపాలున్
భజయింతుఁ బరాశక్తి మిత్రుని - బంచాస్యున్ జనితే భాగ్యున్ ॥

౫. శివేశాన తత్పూరుషా ఘోరవామా। దిభిర్బ్రహ్మ భిర్వ్యాప్తమూర్ధ్వాది రంగై
Sri Vidyabharathi Book Centre, Sringeri
అనౌపమ్యషట్పంచతత్త్వవిద్యా। మతీతం పరంత్వాం కథంవేత్తికోవా ॥

CC-O. In Public Domain. Digitized by eGangotri

ర. ప్రియాశానుడు తత్పురుషుడు రో । చ్ఛిష్టదహోరుడు వామాద్యం
డపుదేవుడు సద్యోజాతుడు ప్ర - హ్మలు నేపురు నని హృస్ముఖం
బప్రచుండు షడంగము నెఱుటచే - నహ ముప్పదియాఱవ తత్వం
బపు సిను నెవ్వ డెఱుంగంగలడు ప - రావరుఁ బరుఁ డత్యాలీతున్ ॥

వ. ప్రవాళ ప్రకాశ ప్రభాశోణ మర్ధం । మరుత్వన్మ జి శ్రీచుహాళ్యామ మర్ధమ్
గురుస్ఫూర్తిమేకం వపుశ్చైప్ పుంతః । స్మరామి స్మరాపత్తి
సంపత్తిహేరుమ్ ॥

ర. పగడము పగిడిని చిగురాకులలెం - బున నెఱఁగెడు నెఱ్ఱని సగమున్
బొగడఁగఁ దగజేజే రారతనము - పోలికఁ గ్రాల్వల్లని సగమున్
జిగి దళ క్రొత్తఁగ నొక్కటి యగుమై - జింతించెద నెంతయు భక్తిన్
జిగురు వింటిదంటకుఁ గీడనుమేల్ - సెడ్డఁగఁ గలమే యది దానిన్ ॥

వ. స్వసేనానమ యాత దేవ సురేంద్రా । నమస్యామికుందార మూలాభిషిక్తః
నమస్యామి పంభో పదాంభోరుహంతే । భవాంభోధిపోతం భవానీ
విభావ్యమ్

ర. నిజసేవాగత నిఖిల సురాసుర - నేతృశిరోనతమందార
ప్రసజముల మకరందముచేఁ బొందుగ - స్నానంబై యొప్పెడుదానిన్
భజకుల భవాంభోధి పోతయిగ - భాసిలు దాని భవానీ హ్వ
దయనీయం బపుదానిని ద్వత్పద - పద్మంబును భజియంతు భవా ॥

ఉ. జగన్మాధమన్మాధ గౌరీనాధ । ప్రపన్నాను కంపిన్ విపన్నార్తిహాన్
మహాస్తోమమూర్తే నమస్తేశ్వరస్తే నమస్తే నమోఽస్తు ॥

ర. గౌరీనాధుద మన్మాధుంద - ఒగన్మాధుంద ప్రసన్నుదయో
దార ఘోరాపద్విసివారక - దాసపరంకర పంచర సూ
దార భూత మహాము ర్తీస - ధ్యానుడవు నీపదయుగన్
సారంబిడే సర్వంబున కని - రిద్ధక్తిని మ్రొక్కెద నీకున్ ॥

Sri Vidyabharathi Book Centre, Sringeri

ఉ. మహాదేవ దేవేశ దేవాధిదేవ కృపాపూర్ణ పూర్ణేందు సోమార్ధ హారిత
ప్రబుద్ధ స్మరిష్యామి భక్తాభిపంతం । తతోయే దయాలేదేవ ప్రసీద ॥

CC-O. In Public Domain. Digitized by eGangotri

ర. దేవాదేవాదేవుఁడ మహా - దేవుండ యీశ మహేశ విభూ
భావజ భాస్కర భవహర భవహర - భవహర భవహర పురహర యం
చీవితమున నె నెంచెద నిన్నజి - యించెద భక్తిభరంబున నా
కై వరదుండవు కమ్ము సదాశివ - కావె సదాశివుఁడవు నీవె ॥

౮. విరూపాక్ష విశ్వేశ విశ్వాధికేశ । త్రయీమూల శంభో శివత్र्यంబకత్వమ్
ప్రసీదస్మర త్రాహి పశ్యావ పుష్ప । క్షమస్వాప్ను హీతిక్షిపాహి క్షపామః ॥

ర. విభుఁడ విరూపాక్ష విశ్వేశరా - విశ్వాధిక శివమూల శివా
ప్రభువర శంభూ త్र्యంబకయంబక - భావితధర్మాంబర నీవే
శుభమతిఁ గరుణింపుము స్మరియింపుము - చూడుము గాపాడుము శశ్వ
ద్వివభవముతోఁ బోషింపు క్షమింపును - తింపఁగబొందు మనుచునెంతున్ ॥

౯. త్వదన్యశ్శరణ్యః ప్రసన్నస్యనేతీ - ప్రసీతస్మరన్నోచ హన్యాస్తుదైనమ్
నచే త్తేభవద్భక్తవాత్సల్యహాని । స్తతోపే దయాళో దయాసన్నిధేహి ॥

ర. అరయంగఁ బ్రపన్నునకు శరణ్యం - దన్యుఁడు నీకన్నను లేమిన్
స్మరియించి మదీయఁబుం దైన్యము - మాపుము కృపఁజూపుము వేగన్
బరిరక్షింప కుపేక్షింఁ ననీ - భక్తపత్సలతకుం గొఱఁ తౌ
శరణార్థులయెడ నిడుమీ కరుణన్ - సదయాసదయాశయ సభయా ॥

౧౦. అయం దానకాల స్త్వహం దానపాత్రం । భవాన్నాధతా త్వదన్యం నయాచే
భవద్భక్తిమేవ స్థిరాందేహి మహ్యం । కృపాశీల శంభోకృతార్థోఽస్మి తస్మాత్ ॥

ర. దానకాలమిది దానపాత్రుఁడను - దాతవు నీకంచెను నన్యున్
దానమసకు వేఁడను నీవాఁడను - దద్భక్తిని స్థిరముగ నీవే
కానఁగ నీవె కృపాళు వవుటనే - గాని కృతార్థుఁడ నోశంభూ
నే నింకఁ నేమని విన్నవింపవలె - నీవే సర్వజ్ఞుఁడవు గదా ॥

౧౧. పఠుంవేత్సిచే న్మాంత్వం వేవాధిరూఢః । కళాంకీ ర్తిమూర్ధ్ని ధత్సేత్వమేవ
ద్విజిహ్వాః కవయోవిపశ్చే త్సకర్తారహా । త్వదంగీకృతాన్మర్వి
సర్వేపి ధన్యాః ॥

CC-O. Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ర. పరమంచు ననునెంచెంద వేనియఁ - పతిపతివీ పుందువు నాపై
మసి దగిలిన యటులై నఁ గళంకిగ - మస్తకమునఁ దాల్తువు నీవే
విసము గల్గిన ద్విజిహ్వాడుగనే - చెలయింతుపు గొంతున నగగాఁ
గసరక యంగీకరింతు వేనియఁ - గాఁగల రండనుం ధస్యుల్ ॥

వశక్నోమికర్తుం పరద్రోహలేశం । కథంప్రీయసే త్వం నజానే గిరీశ
తథాహి ప్రసన్నోఽసి కస్యాపి కాంతా సుతద్రోహిణో వా
పితృద్రోహిణోవా ॥

ర. పరులకు ద్రోహము సేయఁగఁజాలను - బర్వతపతి యెటు లలరెదొ శ్రీ
కర శంకర నేనెఱుఁగను నీవనఁ - గాంతాత్మభవ ద్రోహికినో
మరియఁ బితృద్రోహికినో ప్రియుడవయి - మాన్యుడ వపుచందువు దేవా
శరణండను నిను స్మరియింతును నీ - సత్కృపకున్ బాత్రుఁడఁగానే ॥

స్తుతింద్యాన మశ్చాం యదావ ద్విధాతుంప్రజన్న ప్యజానన్మహే శావలంబే
ప్రసంతం సుతం త్రాతు మ్రగేమృక డో రమ్యప్రాణ నిర్వోపణం
తత్పదాబ్జమ్ ॥

ర. శివసుతి ద్యానము సంపూజనమును - జేయుట నెఱుఁగ యధావిధిగాన్
ప్రవిమల మలిఁగా దైనను ద్వత్పద - పద్మంబె యవలంబింతున్
భువనస్తుత్యమై దెన్నఁగఁ జన్నుగ - మున్ను మృకండూద్భవఁ గాఁన్
రవిభవుఁ డవయము విగతాసుభగను - రచియించుటన గాంచెనో
జయమున్ ॥

అకంపేశకంఠా దనంతో భుజంగా । దిపాణౌ కపాలాదపాశోఽనలాఘాత్
అమోఘా భగాంతాదబీమే కథంత్రా దహందేవ మన్యంనమన్సే నమస్తే ॥

ర. అగణిత భంకుని సభిజిం గాంగుని - నరరకపాయి నదృక్పాలున్
సిగనేలరే ను జెల్వ నెదమయిఁ - జెల్వుగఁ బాల్పని వాని నొరున్
భోగమను బలుకను దలఁచను నేవే - ల్పును గానను గానను గానన్
సుగదా సుంటో నను నీభక్తుని - సతివా సరగం బ్రోవు శివా ॥

ఇది శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్య విరచిత
శివభుజంగ ప్రయాత వృత్త భువనావళి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

(సశేషము)

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శివాయ గురవే నమః

అద్వైత వేదాన్త శిరోమణి, మీమాంసా విశారద

బ్రహ్మశ్రీ మల్లావఝుల వెంకటసుబ్బరామశాస్త్రి, వరంగల్లు

ముండకోపనిషద్వివరణము

ఇక "తత" శబ్దమునకు నైఘంటుకమయిన ప్రసిద్ధార్థమును వదలి, యోగబలముచేత, "నియంత"అను అర్థమును తెచ్చి" లోకనియంత యగు విష్ణువును నమస్కరించుచున్నాను" అను అర్థమును చెప్పెదమన్నచో, నపుడు ఇదే యర్థమును మది యందుంచుకొని, శివాలయమునకేగి, శివ దర్శనము చేసికొన వచ్చును గదా! అది యెంత కనిపించకూడదు? అక్కడలేని సహనము ఇక్కడెట్లు కలిగినది?

మరియు, "శివాయ విష్ణు రూపాయ శివరూపాయ విష్ణవే" అను శ్లోకమును గూడ, "స్వధ్రేయసం శివం భద్రం కల్యాణం మంగళం శుభం అను నిఘంటువును బట్టి శివ శబ్దమునకు మంగళమను నర్థమును గ్రహించి, యథాతథముగ పఠించవచ్చును గదా! మీరు మార్చి పఠింతురని లోక ప్రతీతియున్నదే ఆదెందులకు? "శివాయ శివరూపాయ శివరూపాయ శంభవే" అని శైవులును, "విష్ణవే విష్ణురూపాయ, విష్ణురూపాయ విష్ణవే", అని వైష్ణవులును, పఠింతురని ప్రతీతియే ఇదెందు కేర్పడినది?

మరొక విచిత్రమును చూడుడు - వీరికి విష్ణు సహస్రనామము పరమ ప్రమాణము. అందరి ఫలశ్రుతి ఘట్టంలో చిట్టచివర,—

శ్లో॥ శివాలయే పఠేన్నిత్యం తులసీవన సంస్థితః।
నరోముక్తిమవాప్నోతి, చక్రపాణేర్వచో యథా।
బ్రహ్మ హత్యాదికం ఘోరం సర్వపాపం వినశ్యతి।

అని యున్నది. ఈ శ్లోకమును, "విష్ణుసహస్రనామ శ్లోకమును శివాలయమునందు పఠించుచూ, బ్రహ్మహత్యాది ఘోర పాపములు నశించుననియు, ఇట్లు

CC-O. Vidyabharati Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

చక్రపాణియొక్క వచనము కందనియుచు చెప్పుచున్నవి. చక్రపాణి యనగా విష్ణువేకదా! ఆయనగారే, ఇట్లు చెప్పియుండగా ఇంక వీరికి శివాలయమునకేగుట కభ్యంతరమేమి? ఇవికాక వారికి ప్రమాణ సిద్ధమయిన విష్ణు సహస్రనామ స్తోత్రమునందు, వారి సిద్ధాంతమునకు విరుద్ధములగు ఘట్టములనేకములు కలవు. అయినను హరుడంటె జీవుడనియే వారి సిద్ధాంతము - ఇందలి యౌచిత్యమును పాఠకులు గ్రహింప గోరెదను.

—శ్రీ శంకర భాష్య పరామర్శయొక్క సమీక్ష—

ఈ మంత్రమునందు, ఆచార్యులు, శంకభాష్యమును పరామర్శించి అందు దోషములను చూపుచు, అద్వైత సిద్ధాంతమును ఖండించిరి. అందువలన వారు చేసిన శంకర భాష్య పరామర్శను నేను సమీక్షించి వ్రాయుచున్నాను.

ప్రకృత మంత్రమునందు ప్రతిపాదించబడిన విరాట్ స్వరూపధారియగు పురుషుడు, శ్రీమహావిష్ణువేయని, శ్రీశంకరాచార్యుల వారు, తమ భాష్యమునందు నిరూపించినారని వ్రాయుచు, ఆచార్యులు, శ్రీశంకరుల ఒప్పుదలను చూపించుటకుగాను వారి (శంకరుల) భాష్యమునందలి, పంక్తులను ఉదాహరించిరి. మూడుడు = వాటిని యీక్రింద వ్రాసి చూపెదను- "ఏషదేవో విష్ణుః ప్రథమశరీర త్రైలోక్య మోహనాదిః సర్వేషాం భూతానుమంతరాత్మా" అని - ఇయ్యవి శ్రీ శంకరుల భాష్య పంక్తులే - అందు సందియములేదు. ఇందలి ॥విష్ణుః॥ అను పదమును, ఆధారముగ దీసికొని, ఆచార్యులు, వారి సిద్ధాంత సిద్ధమయిన "ఆప్రాకృత దివ్యమంగళ విగ్రహుడును, వైకుంఠలోక నివాసియు, అనంత కళ్యాణగుణ పరిపూర్ణుడునగు శ్రీమహావిష్ణువే ఈ విరాట్టు" అని శ్రీ శంకరులంగీకరించిరనియు, ఆ శ్రీమహావిష్ణువు అక్షర పరబ్రహ్మమెననియు, (లేక అవిరాట్ పురుషుడు అక్షర పరబ్రహ్మమెననియు) కాన మా విశిష్టాద్వైత సిద్ధాంతమును శ్రీశంకరులు మనస్ఫూర్తిగా అంగీకరించి, వారు అద్వైతులయినందున దీనిమీద మరల విచారించి, మరొక విధముగ తీర్మానింపటకు, వారి కధికారములేదని ॥రెన్ జ్యూడికేటా॥ పాయింటును లేవదీయదలచి శ్రీశంకరుల భాష్యపంక్తులనె యథాతథముగ నుదాహరించిరి. వకీళ్ళ సంహితో గ్రంథములను, నోటీసులను

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

తయారు చేయదచి, ఆచార్యులకు పాయింటు చిక్కినపుడు సాగదీయక విడిచి పెట్టుదురా? విడిచిపెట్టరు - మండదే. కాని యిది యెంతవరకు సమంజసము? ఈ పాయంటు నిలుచురా? నిలువదా? అనుపది విచారించి గ్రహించుట వివేక వంతుల కృత్యము. ఆచార్యులు వ్రాసిరి కాన ఇది సమంజసమే, అని అవిచారిత ముగ సంగీకరించుట వారి యెడల అభిమానవంతుల కృత్యము.

శ్రీ శంకరుల ఒప్పదలను ఒక పాయింటుగా ఉద్ఘాటించి చూపిన ఆచార్యులు (ప్రతిపక్షులు) తాము వ్రాసిన విష్ణుసహస్రనామ స్తోత్రములోని ప్రార్థనా శ్లోకము నందున్న, ॥విష్ణుమీశం॥ అను పదము శివకేశవులకు అభేదమును చెప్పుచున్నది కదా! దీనిని కూడ వీరంగీకరించియె కదా! ఆ శ్లోకమును ఉదాహరించిరి. ఇది యును విరాట్ స్వరూపమును ప్రతిపాదించునదియె కదా! ఇది వీరికి, (శివ కేశవులకు భేదమును ప్రతిపాదించెది వారికి) రెన్ జ్యూడీకేటా పాయంటు వీలకాదు?

మరియు, విశిష్టాద్వైత సిద్ధాంతమును మనస్ఫూర్తిగా నంగీకరించిన శ్రీ శంకరులు, ఈమంత్రమునకు అవతారికను వ్రాయుటకో తామా (శంకరులు) ఉదాహరించిన, వాక్యములు, విచిత్రముగనున్నవి, అని ఆచార్యులు వ్రాసిరి. ఆవాక్యములనుగూడ యథాతథముగ ఆచార్యులు ఉటంకించిరి. చూడుడు—"పర విద్యా విషయం అక్షరం పురుషం సత్యం ॥దివ్యోహ్యమూర్తః పురుషః॥ ఇత్యా దినెన ఉక్త్వా పునస్తదేవ సవిశ్వేం విస్తరేణ వక్తవ్యమితి, ప్రక్రమతే—యోఒపి ప్రథమ జాతో ప్రాణద్ హిరణ్యగర్భాత్ జాయతె, అస్య అన్తః విరాట్, సఃత త్వాంతర త్వేన లక్ష్యమాణోఒపి, ఏతస్మాదేవ పురుషాజ్జాయతె, ఇత్యాది॥ అని ఈ వాక్యముల కర్థమును గూడ ఆచార్యులవారే వ్రాసిరి చూడుడు—వారి వ్రాతను యథాతథముగ నుదాహరింతును — పరవిద్యా విషయమగు, నిర్విశేషాక్షర బ్రహ్మమె సత్యమని, ॥దివ్యోహ్యమూర్తః॥ అను వెనుకటి శివ మంత్రమున దెలిపి సంగ్రహముగ, ఆ నిర్విశేష బ్రహ్మయొక్క సవిశేష రూపమును విస్తర ముగ వివరించుటకు గాను, ॥అగ్నిర్మూర్ధా॥ అనుమంత్రమునుండి ఆరంభింపబడు చున్నది. అనిర్విశేష బ్రహ్మమునుంచి మొట్టమొదట పుట్టిన, ప్రాణశబ్దవాచ్యు డగు, హిరణ్యగర్భుని నుండియే ఈ విరాట్ పురుషుడు పుట్టెను. ఇట్లు విరాట్

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

పురుషునకు నిర్విశేష బ్రహ్మమునకును, నడుమ మరొక తత్త్వము (అనగా హిరణ్యగర్భుని)తో, వ్యవధానమున్నను, ఇతడు, ఆనిర్విశేష బ్రహ్మమునుండియే పుట్టినందున, విరాట్ పురుషుడు గూడ బ్రహ్మ స్వరూపుడే॥ అని - ఆచార్యులు శ్రీ శంకరుల భాష్య పంక్తులను, వ్రాసి, వానికర్థమును కూడ వివరించిరి.

ఇట్లు వారి గ్రంథమునందలి 94 వ పేజీలో వ్రాసి ఇందు పరిశీలింతగిన విషయములు రెండు కలవనియు, అందొకటి, నిర్విశేష, సవిశేష, బ్రహ్మ విచారమనియు, మరొకటి, హిరణ్యగర్భునినుండి విరాట్ పురుషుడు (సృష్టి) జన్మించుట యనియును॥ అని, మొదలిడి. విమర్శించి, వారికి తోచిన యుక్తులతో, శంకర భాష్యమును ఖండించి అందలి యౌచిత్యమును ఇసుమంత సమీక్షించి చూపెదను. (సశేషము)

శ్రీ గురుభ్యోనమః

మనమూ - మన మతమూ

బ్రహ్మశ్రీ తుమ్మలపల్లి రామలింగేశ్వరరావుగారు

రెండవ అధ్యాయము

(గత సంచిక తరువాయి)

మరి గురువు బ్రహ్మము యొక్క ఏరూపాత్ర స్వరూపము. కాబట్టి గురుసేవ - గురుపూజ బ్రహ్మముయొక్క పూజయేగాని వేరుకాదు గురువు అంటే గురువు శరీరమనుకొనేవానికి మోక్ష లాభమే లేదు కొంతమంది తాము ఈశ్వరుని అంగీకరిస్తాము గాని - మనుష్యునికి మ్రొక్కము - అంటారు. అటువంటి వారు గురువు అంటే - శరీరము - ఎముకలు - మాంసము. కలిగిన ఒక మానవ ఆకృతిగా భావిస్తున్నారన్నమాట మాట. అట్లాగే మంత్రమంటే కొన్ని అక్షరముల సమూహంగా భావిస్తున్నారు గాని చైతన్యమయమైన ధ్వనిగా భావించలేక పోతున్నారన్నమాట. గురుతత్వము తెలియని కారణంగా కన్ని శంకలు సందే

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

హాలు. ఇటువంటి విషయాలలో వక్రమైన ఆలోచనలు వద్దు - అని చెప్పడానికే మంత్రము, గురుపు దేవత - అభేద బుద్ధితో చూడవలెనని ఆజ్ఞగా శాసనంగా చెప్పుతుం. గురుపు సంగతి అక్కర లేకుండా నేరుగా భగవంతుని ఆరాధిస్తే ఏమి? మనుష్య శరీరంతో ఒక గురుపును అంగీకరించి నందువలన ప్రయోజన మేమిటి? సామాన్య దృష్టితో విచారణచేస్తే వచ్చే ప్రశ్నలివి. ఒక దీపము ఉన్నది. దానికి ప్రమిద, నూనె, వత్తి సరిగా ఉన్నాయి. అయితే దానిని ప్రజ్వలం చేయడానికి వేరే అగ్గిపుల్ల లేకపోతే దీపం వెలుగదు. అగ్గిపుల్ల దీపానికి సహాయ మేమి చేసింది. మండి ప్రకాశించే పదార్థము దీపంలో ఇదివరకే ఉన్నది తరువాత వెలుగుతున్నది కూడా అదే పదార్థం. అగ్గిపుల్ల ఏమి చేసింది? అగ్గిపుల్ల లేకుండా దీపపు వత్తిలో వెలుగు ప్రకటితమౌతున్నదా? ప్రకాశించుటకు తోడ్పడు అగ్గిపుల్లయందు దీపమునందు అగ్ని ఒకే విధముగా ఉన్నదే. అగ్గి పుల్లలో, దీపములో ప్రకటితమైన తర్వాత భేదమేమిటో స్పష్టమౌతున్నది.

ఈశ్వరుడు సర్వవ్యాపిగా ఉన్నాడు. సాధకుని అంతఃకరణలో కూడ ఉన్నాడు. అయితే సాధకుని హృదయంలో ప్రకటితం అవడానికి గురుమూర్తి యొక్క కృప అవసరమున్నది. ఆ కృప చేత సాధకునికి ఈశ్వరతత్వం ప్రకటితమౌతుంది. అదే గురువుయొక్క ఆవశ్యకత. శ్రీమద్భాగవత ఏకాదశ స్కంధంలో ఈ విషయం చెప్పబడింది.

ఆనాద్య విద్యా యుక్తస్య పురుషస్యాత్మ వేదనమ్
స్వతోన సంభవా దన్యస్తత్వజ్ఞో జ్ఞానదోభవేత్ ॥

ఆనాది కాలంనుండి మానవుడు అవిద్యాయుక్తుడు. అందువలన స్వయం గా ఆత్మ జ్ఞాని కాజేడు. మానవుని జ్ఞానవంతుని చేయడానికి మరొకడు-తత్వజ్ఞుడు-అవసరమౌతున్నాడు. జన్మ జన్మాంతరాల నుండి అంధకారము - తమోగుణ రజో గుణ సంస్కారాలు పేరుకొని వస్తున్నందువలన జీవుడు మాయయొక్క మాయా తమస్సులో మునిగిపోయాడు. అతని జ్ఞానము అదృశ్యమైపోయింది. కొంత కొంత జ్ఞానకిరణ ప్రవృత్తిని పడినప్పుడు కూడ అనుమానాలు, సందేహాలు - శంకలు, బుద్ధి భ్రమలో పడిపోతుంది.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అందుచేత మనకు వెలుగుమార్గం చూపించదలచుకున్న మన మహర్షులు- మనకు ఆజ్ఞగా - శాసనంగా చెప్పారు—"నీకు దేవతల వలన దీక్ష లభించినప్పటికీ - మనస్సు అంతర్ముఖంగా సంచరించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ - మనుష్య శరీరంతో ఉన్న గురుపుయొక్క కృపను పొందు" - అని. గురుకృప లేకపోతే - సందేహాలు, సంశయాలు - భ్రమలు. బుద్ధి ముందుకు సాగదు. అందుచేతనే—

"అదీక్షితాః యేకుర్వంతి జపపూజాదికాః క్రియా
సఫలన్తి ప్రియే తేషాం శిలాయాం ఉప్తబీజవత్"

అని పరమేశ్వరుడు అమ్మవారితో అన్నట్లు ఉన్నది. దీక్షలేనివారు కొందరు - అంటే గురుకృప పొందక స్వయంగానే మంత్రాన్ని గ్రహించినవారు కొందరు- జపాలు పూజలు చేసినప్పటికీ- వాళ్ళకు ఫలితం లభించదు. రాళ్ళమీద వేసిన విత్తనం వంటిదే వాళ్ళ జపపూజాదికం.

దీపపు పాత్ర భద్రం చేసి పెట్టి - (అది బంగారుతోనే చేశామనుకుందాము) దానిలో భద్రమైన తైలముపోసి - చక్కగా చేయబడిన వత్తి అందులో పెట్టినప్పటికీ - అంతమాత్రంచేత దీపం వెలుగదు. ప్రకాశము ప్రారంభము కాదు. అంతవరకు చేసిన ప్రయత్నము వ్యర్థమే. ఆ వత్తికి ప్రజ్వలమైన మరియొక వస్తువు స్పర్శ కలిగినప్పుడే దానిలో వెలుగు ప్రకటితమౌతుంది.

జనకుడు శుకునికి చెప్పిన ఉపదేశ సారం ఇట్లాగే ఉన్నది.

న వినా జ్ఞాన విజ్ఞానే మోక్షస్యాధిగమో భవేత్
న వినా గురు సంబంధ జ్ఞానస్యాధి గమః స్మృతః
గురుః ప్లావయితా తస్యజ్ఞానం ప్లవమిహోచ్యతే
విజ్ఞా యకృత్యమస్తు తీర్ణస్తు భయం తృజేత్ ॥

ఎట్లు జ్ఞాన విజ్ఞానం లేకుండా మోక్షం ప్రాపించదో - అదే విధంగా సద్గురువుతో సంబంధం లేకపోతే జ్ఞానం లభించదు. గురువు ఈ సంసార సాగరంలో నవ

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

లత్వం పొందించువాడు. గుర్వనుగ్రహంతో లభించిన జ్ఞానం నౌకతో తుల్యంగా చెప్పబడినది. మానవుడు ఆ జ్ఞాననౌకను పొంది సంసార సాగరాన్ని దాటి కృత కృత్యుడవుతాడు. మనుష్యుడు ఏ విధంగా - నదిని - సముద్రాన్ని దాటిన తర్వాత నౌకను, నావికుని వదలినేయనో - అదే విధంగా ముక్తజీవునికి గురు సంబంధము లేదు.

గురువు లేకపోతే ఆత్మోన్నతి అసంభవమని సమర్థ రామదాసు దాస బోధ గ్రంథంలో చెప్పాడు

ధ్యాన ధారణ ముద్రా ఆసన, భక్తిభావ అణి భజన
సకల హి ఫోల బ్రహ్మజ్ఞాన, జబ్‌తేంప్రాప్తనాహీం
సద్గురు కృపానజోడే, ఆణిభలతీచకడే వావడేం
జ్ఞ్రసే అంధలేచాచరోనపడేగాతీ ఆణి గడధాకాం
జ్ఞ్రసేనేత్రీం ఘాలితాం అంజన పడేదృష్టిన నిధాన
జ్ఞ్రసే సద్గురు వచనే జ్ఞాన, ప్రకాశహోయే
సద్గురుబిన జన్మనిష్ఫల సద్గురుబిన దుఃఖసకల
సద్గురు బిన తమల బాహారనాహీం
సద్గురు చేసి అభయంకరేం ప్రకటహోఈజే ఈశ్వరేం
సంసార దుఃఖేం అపారేం నాహోనజాతీ.

సాధకుడు ఎప్పటి వరకూ గురువు యొక్క కృపను సంపాదించడో అప్పటివరకు అతడు ధ్యాన, ధారణా ముద్రా ఆసన భక్తిభావ భజనాదులు - ఎన్నిచేసినా సరే బ్రహ్మజ్ఞానాన్ని పొందలేడు. గ్రుడ్డివాడు చేతికఱ్ఱను సహాయంగా తీసికొని వెళ్ళుతున్నప్పటికి - గుంటలో పడిపోవునట్లుగా సద్గురు కృపలేని సాధకుడు కూడ అవరోధాలనే గుంటలో పడిపోగలడు. సాధకునికి ముందున్న మార్గము పరిచితము కాదు. సరియైన త్రోవయేదో తెలియదు. కాబట్టి ఒక విధంగా అందుడే. కళ్ళు పుచ్చుకొన్నట్లు తనున్నతనుతాను తెలియకొన్నప్పటికి- స్వయంగా విషయ దోషాలను ఎదుర్కొని అధిగమించలేడు. ఓడిపోతాడు. గ్రుడ్డివానికి ధన్వంతరిపంటి

CC-O. Vasishtha Tripathi Collection. Digitized by eGangotri

CC-O. In Public Domain. Digitized by eGangotri

వైద్యుడు కాటుకవేసి దృష్టి కలిగించినట్లు - సాధకునకు గురువు తన కృపా విశేషంచేత - సాధనామార్గం సుగమంగా తెలిసేటట్లు చేస్తాడు. ఆ సాధకునికి గురువచనముల మూలంగా జ్ఞానప్రకాశమౌతుంది. సద్గురువు లేకుండ చేసిన ప్రయత్నము నిష్ఫలమే. సద్గురువు లభింపకపోతే దుఃఖములన్నీ దుఃఖాలే. గురువు లేకపోతే అవిద్యా నాశనం కాదు. అప్పుడు దుఃఖం ప్రబలంగా ఉంటుంది. అంతా దుఃఖమే. సుఖ హేతువులు కూడా దుఃఖ కారకాలౌతాయి.

అన్నిచోట్లా, అన్ని ప్రయత్నాలలో దుఃఖమే అనుభవం అవుతుంది. మనిషి నీటినుండి బయటవేసిన చేపవలె ఆపుతాడు. తత్తరపాటు పడతాడు. ఆ తత్తరపాటు నివారించగల్గినది సద్గురువే. సద్గురువు శిష్యునికి శిరస్సునందు హస్తముంచి ఆశీర్వాదము చేసిన (వృత్తి జ్ఞానాభిముఖమైన కారణమున) అపారమైన దుఃఖములు కూడా నశిస్తాయి. ఇంత స్పష్టంగా గురువుయొక్క ఆవశ్యకతను సమర్థ రామదాసు వెల్లడించాడు. నిరూపించాడు.

గురువు లేకుండా జ్ఞానము లభించే లభించదని మరొక మహాత్ముడు సుందర వచనంతో చెప్పాడు.

గురుదేవవినా నహీం మారగసూఝై, గురువిన భక్తినజానై
గురుదేవవినా నహీం సంశయఖై గురువిన లహైనజ్ఞానై
గురుదేవవినా నహీం కారజహో ఈ లోకవేదయోం గాఏం
గురుదేవవినా సద్గతిహో ఈ గురుగోవింద బతాఏం
గురుదేవవినా నహీం భాగమగై గురుదేవవినా నహీం ప్రీతిలగై
గురుదేవ వినా నహీం శుద్ధ హృదయం గురుదేవవినా నహీం
మోక్షపదమ్

గురుకేకరణహి ఆయియేతబహీం టూపఖైజ్ఞాన
తిమిరకహాఁకై సేరహై ప్రకటహోయిజబభావ

పుస్తకాలు దొంతరలు చదివినా, ఎన్నో సార్లు చూచినా, ప్రతి చోట - ప్రతిదానికి - మరల మరల తర్క వితర్క కుతర్కవాదాలు చేసినా,

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

గురుపు లేకుండ ఉన్నతిమార్గము లభించదు. భక్తియొక్క నిజస్వరూపం కూడా తెలియనే తెలియదు. ఏ విధంగానైనా, ఏ ప్రయత్నమునకు నిశ్చయించుకొని దానిలో నిమగ్నుడైనప్పటికీ - కొంత లౌకికమైన అనుభవం కలిగినప్పటికీ, అనేక సంశయాలు వదలవు. పెంటబడుతూనే ఉంటాయి. ఏదో తెలిసినదనుకొన్నది స్థిరంగా నిలువదు. ఈ అవరోధాలు తొలగిపోవాలంటే గురువు అవశ్యమని శాస్త్రం ఉద్ఘాటిస్తున్నది. గురుపు లేకుండా సిద్ధి ప్రాప్తించదు. గురువు ప్రసాదించిన శక్తి వల్లనే ఈశ్వర స్వరూపదర్శన జ్ఞానము లభిస్తుంది. గురువును ఆశ్రయించని వానికి సద్గతి లేనేలేదు.

భగవత్ప్రాప్తి అనే సంస్కారము గురుకృపా ప్రసాదం వలననే ఉదయిస్తుంది. గురుకృప వల్లనే ప్రభు చరణములపైన అనురాగము కలుగుట గురువుయొక్క అనుగ్రహం వల్లనే జన్మాంతరాల కలుషితం క్షాళితమై, చిత్తశుద్ధి వీర్యవతి పవిత్రత కలుగుతుంది. సర్వభూతహితత్వము కలుగుతుంది. ఇవి అన్నీ మోక్షప్రాప్తి కొరకు అవసరమైనవని చెప్పనక్కరలేదు కదా!

కాబట్టి మోక్షపదం లభించడానికి గురువు లేకపోతే ఎట్లా? కనుక గురు చరణాల్ని ఆశ్రయించడంకో అనుచిత మేమిన్నిలేదు. గురువును ఆశ్రయించి అనుగ్రహము పొందినప్పుడే లోపలి జ్ఞానము ప్రకాశిస్తుంది. గురుపు జ్ఞాన స్వరూపుడు. గురువుతో అనుబంధము లభించినపుడు శిష్యుని అజ్ఞానం నివృత్తి అవుతుంది, సూర్యోదయం వలన అంధకారము పోయినట్లు.

[సశేషము]

మనవి

శ్రీ శంకరకృప యందు గ్రంథములు సమీక్షింపబడవలెనన్న రెండు కాపీలు సంపాదకునికి పంపవలెను. వీలైనంత త్వరలో సమీక్షింపబడును.

టి. హరిహరశర్మ

సంపాదకుడు, శ్రీ శంకరకృప

199/3RT విజయనగరకాలనీ
Sri Vidyabharathi Book Centre, హైదరాబాదు - 500 475

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీ శంకర భగవత్పాదాచార్య విరచిత

వివేక చూడామణి

శ్రీ జగద్గురు చంద్రశేఖర భారతీ మహాస్వామి విరచిత వ్యాఖ్య సమేతము

ఆంధ్రీకరణము : డా॥ పుల్లెల శ్రీరామచంద్రుడు

వేదాంత శిరోమణి, విద్వాన్, ఎం.ఏ. (సంస్కృత, ఆంగ్ల, హిందీ)
పి.హెచ్.డి., ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖాధ్యక్షులు,
సంస్కృత అకాడమీ దర్శకులు

[గత సంచిక తరువాయి]

అవ. స్థూల దేహ ధర్మములు ఆత్మకు సంబంధింపపు అను విషయమును ఘటాకాశ దృష్టాంతములో చెప్పుచున్నాడు.

జలేవాపి స్థలేవాపి లుఠత్వేషజడాత్మకః
నాహం విలిప్యే తద్ధర్మైర్ఘట ధర్మైర్నభో యథా. 511

జడాత్మకః = జడమైన, ఏషః = ఈ శరీరము, జలేవాపి = జలమునందైనను, స్థలేవాపి = స్థలమునందైనను, లుఠతు = దొరలునుగాక, నభః = ఆకాశము, యథా = ఏ విధముగా, ఘటధర్మైః = ఘటము యొక్క ధర్మములచేత, అనగా అనిత్యత్వము మొదలగు ధర్మములచేతను, పెద్ద పొట్టమొదలగు ఆకారముల చేతను, నీలాది రూపముల చేతను, లిప్తముకాదో, ఆ విధముగనే, తద్ధర్మైః = దానియొక్క (స్థూలదేహము యొక్క ధర్మముల చేతను, జలస్థూలాదులతో సంబంధము వలన వీర్పడిన శైత్యాభిఘాతాదుల చేతను, జరామరణాదులచేతను గూడ, అహంన విలిప్యే = నేను లిప్తుడను కాను.

కర్తృత్వ భోక్తృత్వ ఖలత్వమత్తతా
జడత్వ బుద్ధత్వ విముక్తతా దయః
బుద్ధేర్వికల్పా నతు సన్తి వస్తుతః
స్వసిద్ధ-Vidyaranya Sanskrit Book Centre, Sringeri 512

CC-O. In Public Domain. Digitized by eGangotri

కేవలే = ఏకైకము, అద్వయే = ద్వితీయ రహితము, పరే బ్రహ్మణి = పరబ్రహ్మయైన, స్వస్మిన్ = తనయందు, కర్తృత్వ ఆదయః = కర్తృత్వము, భోక్తృత్వము, దుష్టత్వము, మత్తత్వము, జడత్వము, బద్ధత్వము, ముక్తత్వము మొదలైన, బుద్ధేః వికల్పాః = బుద్ధియొక్క అధ్యాపము వలన ఏర్పడిన వివిధ కల్పనలు, వస్తుతః = వాస్తవమున, నసన్తి = లేవు. (సశేషము)

సన్తుఽకారాః ప్రకృతేర్దశధా
శతధా సహస్రధావాపి
తైః కిం మేఽ సఙ్గచితేః
నహ్యమ్బుదడమ్బరోఽమ్బరం స్పృశతి. 513

సకల ప్రపంచము కూడ సాక్షాత్తుగనో, పరంపరగనో మూలప్రకృతి నుండి పుట్టినదగుటచే, ప్రకృతేః = మూలప్రకృతి యొక్క, వికారాః = వికారములు, దశధా = పదిరీతులుగా గాని, శతధా = నూరు విధములుగా గాని, సహస్రధావాపి = వేయి విధములుగా గాని, సన్తు = అగుగాక, అసంగచితేః = అసంగచిద్రూపమైన, మే = నాకు, తైః = ఆ వికారములచే, కిమ్ = ఏమగును? అందు దృష్టాన్తము-అమ్బుద డమ్బరః = మేఘ గర్జనాదికము, అమ్బరం = ఆకాశమును, న స్పృశతిహి = స్పృశింపదు కదా, ఎల్లప్పుడును నిర్వికారమైన ఆకాశమునందు మేఘోదయము, గర్జనము, మేఘవినాశము మొదలగు వాటిచే విశేష మేదియును ఉండదు.

అవ. శ్రీగురూపదేశాను సారముగ కలిగిన అద్వైతానుభవమును విశదీకరించుచున్నాడు.

అవ్యక్తా స్థూలపర్యన్త మేత
ద్విశ్వం యత్రా భాస మాత్రం ప్రతీతమ్
వ్యోమ్నప్యుచ్చై సూక్ష్మమాద్యం సహీనం
బ్రహ్మాద్వైతం యత్తదేవాహ మస్మి 514

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

యత్ర = దేనియందు, అవ్యాకృతి = అవ్యక్తము మొదలు, స్థూల వర్యన్తం = స్థూలము వరకును గల, ఏతత్ = ఈ, విశ్వం = ప్రపంచము, ఆభాస మాత్రం = కేవలాభాస రూపమున, ప్రతీతం = కనబడుచున్నదో, యత్ = ఏది, వ్యోమప్రఖ్యం = ఆకాశముతో సమానమైనదో, సూక్ష్మం = సూక్ష్మమైనదో, అవ్యవస్తహీనం = ఆవ్యంతములు లేనిదో, తత్ = అట్టి, అద్వైతం = అద్వైత రూపమగు, బ్రహ్మ = బ్రహ్మగా, అహం = నేను, అస్మి = అయి ఉన్నాను.

సర్వాధారం సర్వవస్తుప్రకాశం
సర్వాకారం సర్వగం సర్వశూన్యమ్
నిత్యం శుద్ధం నిష్కలం నిర్వికల్పం
బ్రహ్మాద్వైతం యత్రచేహాహ మస్మి 615

యత్ = ఏబ్రహ్మ, సర్వాధారం = అంతకును ఆధారమో, సర్వవస్తు ప్రకాశం = సమస్త వస్తువులను ప్రకాశింపజేయునదో, సర్వాకారం = సర్వాకార మైనదో, సర్వగం = అంతటను వ్యాపించినదో, సర్వశూన్యమ్ = సర్వము తోడను శూన్యమైనదో, నిత్యం = నిత్యమో, శుద్ధం = పరిశుద్ధమో, నిష్కలం = నిరవయవమో, నిర్వికల్పం = వికల్పరహితమో, తత్ = ఆ, అద్వైతం బ్రహ్మ = అద్వైతమైన బ్రహ్మగా, అహం = నేను, అస్మి = ఉన్నాను.

సర్వవస్తు ప్రకాశం = "తస్య భాసాసర్వం మిదం విభాతి" ఆ ఆత్మ యొక్క కాంతిచేతనే ఇదంతయు భాసించుచున్నది అని శ్రుతి చెప్పిన విధమున సకల పదార్థములను ప్రకాశము దేనివలన లభించుచున్నదో అట్టిది. సర్వాకారం = "ఇదం సర్వం యదయమాత్మా" ఇదియంతయు ఆత్మయే అను శ్రుతి నను సరించి సర్వవస్తు స్వరూపమైనది, సర్వగం = అంతటను వ్యాపించియుండుటచే ఆపరిచ్ఛిన్నమైనది. సర్వశూన్యం = తనకంటె భిన్నమైనది ఏదియు లేక పోవుటచే సర్వశూన్యము.

యత్ప్రసాదాత్ (యస్మిన్నస్తా) శేషమాయావిశేషం
ప్రత్యగ్రూపం బ్రహ్మతత్త్వం పరం యత్
CC-O. In Public Domain. Digitized by eGangotri Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

సత్యజ్ఞానానన్త మానన్దరూపం
బ్రహ్మాద్వైతం యత్తదేవాహమస్మి 516

యత్ = ఏది, ప్రత్యస్తై శేషమాయా, విశేషం = తొలగింపబడిన సమస్త మాయావిశేషములు కలదో (రెండవ పాఠమునకు అర్థము. ప్రత్యగ్రూపం = ప్రత్యగాత్మ, యస్మిన్ = దేనితో అభిన్నమగుటచే, అస్తాశేషమాయావిశేషం = తొలిగిన సమస్త మాయావిశేషములు కలదో), ప్రత్యగ్రూపం = ప్రత్యగ్రూప మైనదో, ప్రతియాగమ్యమానం = అఖండాకార వృత్తికంటె భిన్నమగు వృత్తిచే గమ్యము కాదో, యత్ = ఏది, సత్యజ్ఞానానన్తం = సత్యరూపము, జ్ఞానరూపము, అనంతము అయినదో, ఆనన్దరూపం = ఆనందరూపమో, అహం = నేను, తత్ = ఆ, అద్వైతం బ్రహ్మైవ = అద్వైతమగు బ్రహ్మగానే, అస్మి = అయి ఉన్నాను.

శ్రీశ్రీశ్రీ చంద్రశేఖర భారతీ శ్రీచరణులు ఇంతవరకు మాత్రమే వ్యాఖ్యను అనుగ్రహించినారు.

నిష్క్రియోఽస్మ్యహంకారోఽస్మి
నిష్కలోఽస్మి నిరాకృతిః,
నిష్కామోఽస్మి నిత్యోఽస్మి
నిరాలమ్బోఽస్మి నిర్ద్వయ 517

నిష్క్రియః = క్రియలు లేనివాడనై, అస్మి = ఉన్నాను, అవికారః = వికారములు లేనివాడనై, అస్మి = ఉన్నాను, నిరాకృతిః = ఆకారము లేనివాడనై, అస్మి = ఉన్నాను, నిత్యం = నిత్యుడనుగా, అస్మి = ఉన్నాను, నిరాలమ్బః = ఆశ్రయరహితుడనుగ, అస్మి = ఉన్నాను, నిర్ద్వయ = ద్వితీయ రహితుడుగ నున్నాను.

Sri Vidyabharati Book Centre, Sringeri
సర్వాత్మకోఽహం సర్వోఽహం సర్వాతీతోఽహమద్వయః
కేవలాఖణ్డబోధోఽహ మానన్దోఽహం నిరన్తరః 518

CC-O. In Public Domain. Digitized by eGangotri

అహం = నేను, సర్వాత్మకః = సర్వస్వరూపుడను, అహం = నేను, సర్వః = సర్వము, అహం = నేను; సర్వాతీతః = సర్వమును, అతిక్రమించిన వాడను, అద్వయః = ద్వితీయ వస్తువు లేనివాడను, అహం = నేను, కేవలాఖణ్డ బోధః = కేవలము అఖండమును అయిన జ్ఞానము, అహం = నేను, నిరన్తరః = ఆవిచ్ఛిన్నమైన, ఆనన్దః = ఆనందమును. (సశేషము)

జపం

-శ్రీ భాగవతి రామమోహనరావు

పాలల్లో అంతటా కలిసి ఉంటుంది వెన్న. కంటికి మాత్రం కనిపించదు. ఆలాగే ఈ చరాచర ప్రపంచం అంతటా సర్వవ్యాపకుడై ఉన్న భగవంతుడు ఎవరికీ గోచరించడు. అగోచరుడైన ఆ భగవంతుని సాక్షాత్కరించుకోటానికి ఎంతో తహ తహలాడిపోతూ ఉంటారు, అక్కడక్కడ అరుదుగా కొందరు సాధకులు. అనిత్యమైన సర్వస్వాన్ని పరిత్యజించటానికి వారు వెనుకాడరు. ఈ జన్మ అంతమయే లోపుననే, సక్రమమైన సాధనాభ్యాసము చేసి సత్యము, శాశ్వతము, ఆనందమయము అయిన ఆ పరతత్వాన్ని పొందాలనే అఖండమైన ఆవేదన కలిగి ఉంటారు. శీఘ్రంగా సాధన ఫలవంతమై, లక్ష్యసిద్ధి కలగాలంటే ఇలాంటి గాఢమైన ముక్తవాంఛ ఉండాలి. దీనినే తీవ్రముముక్షత్వం అంటారు. ఇట్లాంటి ముముక్షువుల ఆవేదన ఎలా ఉంటుందో ఆదిశంకరులు "సర్వవేదాంత సార సంగ్రహం"లో ఎంతో చమత్కారమైన ఉపమానంతో చెబుతారు :-

"నిష్టప్త మగ్నినా పాత్ర ముద్యాస్య త్వరయా యథా
జహతి గేహం తద్వచ్చ తీవ్రమోక్షేచ్ఛయా ద్విజః
సపర సద్య స్తరంతిం గుర్వనుగ్రహాత్ ॥

అనగా, ఇంటికి నిప్పంటుకుని తగలపోతూ ఉంటే చూసి, భార్యాపుత్ర లతోసహా అన్నియూ వదిలి తన ప్రాణాల్ని రక్షించుకోటానికి మనిషి ఎటువంటి

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

ఆందోళనతో ఎలా బయటికి పరుగెడతాడో, అటువంటి ఆతృత కలిగి సర్వస్వాన్ని పరిత్యజించి, గురుకృపా కటాక్షంతో బంధ విముక్తుడయే వాడే తీవ్రతర ముముక్షువు.

ఇలాంటి తీవ్రతర ముముక్షత్వం గల అదృష్టవంతులు ఎంతో అరుదుగా ఉంటారు. ఇక, కొందరు సంసారం దుఃఖమయమనీ, జీవితం అనిత్యమనీ, భగవత్ సాక్షాత్కారం వల్లనే శాశ్వతసుఖం లభిస్తుందని వివేకం కలిగినా, దారాపుత్రాదులను విడువలేక, సంసారంలోనే ఉంటూ సాధన సాగించవచ్చునా, లేక సాధన ఎలా చేస్తే బాగుంటుంది అని ఆలోచిస్తూ అటూ ఇటూ తేల్చుకోలేని సందిగ్ధంలో దినాలు గడుపుతూ ఉంటాడు. ఇలాంటి దైవ జిజ్ఞాసను మధ్యమముముక్షత్వం అంటారు. మరికొందరు భగవంతునికోసం ఇప్పటి నుంచీ తాపత్రయ పడటం అనవసరం అని, అనుభవిస్తున్న ప్రాపంచిక సుఖాలు, సంసార బాధ్యతలు ముగిసిన పిమ్మట, మోక్షానికి ప్రయత్నించవచ్చునని ఆనుకుంటూ కాలక్షేపం చేస్తూంటారు. ఇటువంటి వారిది మందముముక్షత్వం అనబడుతుంది. ఇక మిగతా వారు విషయ సుఖాలు అదృష్టంవల్ల సంప్రాప్తించాయని అనుకొనుచూ, వాటిని మోహాంధకారంతో అనుభవిస్తూ, ఏ ప్రయత్నం లేకుండానే మోక్షం దానంతట అదే రావాలని ఆశిస్తుంటారు. ఇలాంటి మూర్ఖుల భావాన్ని అతి మంద ముముక్షత్వం అంటారు. ఈ రకంగా ఈ నాలుగు రకాల ముముక్షత్వాలు ఆదిశంకరుల "సర్వవేదాంత సార సంగ్రహం"లో వివరించబడినాయి.

అన్ని రకాల ముముక్షుల కోసం ఆధ్యాత్మిక శాస్త్రాలు వివిధ సాధనామార్గాలను సూచించాయి. లోకోభిన్న రుచిః అన్న సూత్రాన్ననుసరించి ఎవరికి ఏ సాధన అనుకూలిస్తే దానిని ఆచరిస్తూ సాధనాభ్యాసం చేసుకొనవచ్చునని వాటి ఆదేశం. ఆధ్యాత్మిక సాధనలో, భగవంతుని నామజపం సులభమైనదని, సామాన్యులు ఆచరించుటకు అనుకూలమైనదని చెప్పనవసరం లేదు. అయితే, ఎన్ని సంవత్సరాలు జపం చేసినా ఏ మాత్రం ప్రయోజనం ఉండక అనేకమంది సాధకులు విసిగి నిస్పృహ చెందుతూంటారు దీనికి కారణం, జపశుక్లమందు చిత్తశుద్ధితో, ఎలా చేస్తే ఫలితం లభిస్తుందో ఆలా చేయకపోవటమేనని అనుకోవాలి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

మనస్సుని ఒడుల్చుకుని, హృదయ స్థానం చేరుకుంటేనే భగవంతుని పరిసరాలకు ప్రవేశించడమవుతుంది. హృదయ స్థానంమంటే ఆత్మస్థానం హృదయమే ఆత్మ. అయితే రక్త ప్రసారం చేసే శారీరక మాంస పిండమైన దేహావయం హృదయమని భావించటం పొరపాటు. అది వట్టి జడపదార్థం. భగవంతుడనుడే ఆత్మ స్వరూపుడు హృదయ స్థానంలో దాగి ఉంటూ హృదయేశ్వరుడుగా ఆరాధింపబడుచున్నాడు. ఎప్పుడైతే మనస్సుని ఒడుల్చుకొని నిశ్చలత్వం పొందుతారో, అపుడు హృదయంలో మరుగున ఉంటున్న హృదయేశ్వరుడు ఉదయించటం ప్రారంభిస్తాడు. మనస్సుని ఒడుల్చుకొనటం అంటే అన్ని ఆలోచనలను, తలంపులను పోగొట్టుకుని ప్రశాంతతను పొందడం. భగవన్నామ జపం ఈ ప్రశాంతతను చేకూర్చుతుందనేది నిస్సందేహం. అయితే, జపం చేసే విధానం శ్రద్ధగా గమనించవలసి ఉంటుంది.

నామజపం యొక్క లక్ష్యం హృదయ కవాటం తెరుచుకునేలా చేసుకుని, లోనున్న హృదయేశ్వరుని ప్రకటితం చేసుకోవడం కనుక, జపం ఆ హృదయేశ్వరుని కోసం అన్య మొల్లని ఆకించనతో చేసే సంకీర్తనమైతేనే, అది సత్వర ఫలితాన్నిస్తుంది. అందరి హృదయాల్లో ఉండే హృదయేశ్వరుడూ ఒక్కడే. నిత్య, సత్య, శుద్ధ చైతన్యమాత్రుడు. ఒక్కడే అయిపుండి అనేకరూపాలతో ఆరాధింపబడే నానా రూపాలన్నీ ఆయనవే. ఎవరి అభిరుచిని బట్టి వారు తమకు ఆరాధ్యుడైన భగవంతుని నామమును జపిస్తూంటారు. ఏనామంతో జపం చేసినా, అందరి హృదయాల్లో దాగి ఉండే, ఆ హృదయేశ్వరునికే చెందుతుంది.

జపం రెండు విధాలుగా చేస్తుంటారు. మొదటిది, పెదవులు కదులుస్తూ వాచ్యముగా చేసే జపం దీన్ని ఉపాంశు జపం అంటారు. రెండవది అంతరంగమందు, భగవన్నామముగాని, మంత్రాక్షరములు గాని, పునశ్చరణ చేయుచూ మానసికంగా చేసే జపము. దీనిని స్మరణ జపం, లేక చింతన జపం అంటారు. ఈ రెండింటిలో మొదటి దానికంటె రెండవదైన మానసిక జపం ఉత్తమమైనదై త్వరగా ఫలితాన్నిస్తుందనేది సర్వ విదితము.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

జపం ఏ విధంగా చేసినా భక్తి రసమైన హృదయావేదనతో చేస్తేనే ఫలితాన్ని పొందడం సంభవిస్తుంది. అలా కాక, యాంత్రికంగా పునశ్చరణ చేయడం వట్టి మానసిక వ్యాయామమై, ఎంతకాలం చేసినా దానివల్ల నిష్ప్రయోజనమే అవుతుంది. ఈ కారణంచేతనే, అనేక మందికి జపం ఫలితాన్నివ్వక నిస్పృహ చెందుతూంటారు.

జపం చేస్తుంటే తరచుగా మనస్సు ఒక ప్రక్కనించి బహిర్ముఖియై, సాధకుని పీడి విషయాలను గురించిన ఆలోచనలు చేస్తూంటుంది. ఇది సాధకునికి కొంతసేపటివరకు తెలియనే తెలియదు. సాధకుడిది గమనించిన తోడనే, ఆ ఆలోచనలను విడిచి తిరిగి జపస్మరణతో ఏకమౌతూంటుంది. ఇలాంటి మనో వినాసాలు ఏకాగ్రతకు విఘ్నం కలిగిస్తూ, సాధకులకు ఎంతో నిస్పృహ కలిగిస్తూ ఉంటాయి. అయినా నిరాశచెందక, ఓర్పుకలిగి, పట్టుదలతో, మనస్సును గమనిస్తూ, ఏ చంచలత్వం కలుగకుండా కాపాడుకుంటూ, జప మందే నిలకడగా ఉండేలా శ్రద్ధకలిగి సాధన చేస్తూండాలి. శ్రద్ధ, వైరాగ్యం, వివేకం వీటిని పెంపొందిస్తూ జపం చేస్తూంటే, మనస్సునకు స్థూలత్వం నశించి నిర్మలత్వం కలుగుతుంది. అన్నిందికంటె ముఖ్యమైనది శ్రద్ధ (Attention). మంత్రజపం చేస్తూ మంత్రం యొక్క అర్థాన్ని అవగాహన చేసుకుంటూ చేస్తే మంచి ఫలితం కలుగుతుంది.

అన్ని సాధనలకు అంతిమ లక్ష్యం ఆత్మానుభవమే. జపం చెయ్యగా చెయ్యగా చివరకు మనసును దాటి, హృదయేశ్వరుడైన ఆత్మ సన్నిధికే సాధకుణ్ణి తీసుకు వెళ్ళి తాను ఆదృశ్యమౌతుంది. అప్పుడు సాధకుడే ఆత్మ స్వరూపుడై పరమానంద స్థితిని పొందుతాడు.

"జప్య మానస్య మంత్రస్య నాదః
కుత ఉదేతీతి విచారితే ఉదయ
స్థానం ఓసం భవేన్మనః (రమణ మహర్షి)

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

అనగా నామ జపం అంతరంగికంగా చేస్తూ, ఆ నామానికి సంబంధించిన నాదం, లోపల ఎటు నుండి ఉద్భవించుచున్నదో యని పరిశీలించిన, మనస్సు అర్కత లీనమౌతుంది.

సక్రమంగా నిరంతర సాధన సాగిస్తూంటే, మనస్సుకి నిలకడ కలిగి, క్రమక్రమంగా, మనస్సు తన మానసిక స్వభావాన్ని కోల్పోయి ఆత్మాకారాన్ని పొందుతూ తాను నశిస్తుంది. ఇలా సక్రమమైన జప ధ్యానం ద్వారా సత్ చిదానంద స్థితియైన ఆత్మానుభూతిని పొందవచ్చును.

పంచాంగ విశేషములు

శ్రీమఠ పంచాంగము ననుసరించి

విభవనామ సంవత్సర భాద్రపద శు॥ షష్టి (1-10-88) నుండి కార్తిక శు॥ షష్టి (15-11-88) వరకు

అక్టోబరు 1 నుండి 15 వరకు గల విశేషములు గల నెల సంచిక యందున్నవి.

16-10-88 ఆదివారము ఆశ్వయుజ శు॥ షష్టి సరస్వతీ పూజ

17-10-88 సోమవారము ఆశ్వయుజ శు॥ సప్తమి తులా సంక్రాంతి విషవత్పుణ్యకాలము

18-10-88 మంగళవారము ఆశ్వయుజ శు॥ అష్టమి కాళికాష్టమి, దుర్గాష్టమి.

19-10-88 బుధవారము ఆశ్వయుజ శు॥ నవమి మహానవమి చండీహోమం, స్వారోచిషమన్వాది దుర్గాబలి శ్రీ శృంగేరిలో శతచండీ హోమం.

Sri Vidyabharathi Book Centre, Sringeri

20-10-88 గురువారము ఆశ్వయుజ శు॥ దశమి విజయదశమి శమీపూజ

CC-O. In Public Domain. Digitized by eGangotri

21-10-88 శుక్రవారము ఆశ్వయుజ శు॥ ఏకాదశీ సర్వేషాం పాపాంకుశా ఏకాదశీ, శ్రీ శృంగేరిలో శారదాంబా రథోత్సవము

22-10-88 శనివారము ఆశ్వయుజ శు॥ ద్వాదశీ గో ద్వాదశీ పద్మనాభద్వాదశీ ద్విదిశ వ్రతారంభం

23-10-88 ఆదివారము ఆశ్వయుజ శు॥ త్రయోదశీ దానాఫల వ్రత ప్రారంభము

24-10-88 సోమవారము ఆశ్వయుజ శు॥ చతుర్దశీ ధౌత వస్త్రధారణ

25-10-88 మంగళవారము ఆశ్వయుజ పౌర్ణమి కౌముదీ పూజ శ్రీ శృంగేరిలో తెప్పోత్సవము

27-10-88 గురువారము ఆశ్వయుజ బ॥ విదియ మరియు బ॥ తదియ అవమా చంద్రోదయో మా వ్రతము ఆట్ల తదియ

నవంబరు నెల 1988

5-11-88 శనివారము ఆశ్వయుజ బ॥ ఏకాదశీ సర్వేషాం ఇందిరా ఏకాదశీ శ్రీ శృంగేరి జగద్గురు శ్రీ చంద్రశేఖర భారతీ మహాస్వామి వారి జయంతి

7-11-88 సోమవారము ఆశ్వయుజ బ॥ త్రయోదశీ చంద్రోదయము నరక చతుర్దశీ ప్రయుక్త త్రైలాభ్యంగసం యమ తర్పణ

8-11-88 మంగళవారము ఆశ్వయుజ బ॥ చతుర్దశీ నరక చతుర్దశీ శ్రీ శృంగేరి జగద్గురు శ్రీ అభినవ విద్యాతీర్థ మహాస్వామి వారి వార్షిక వర్ధంతి

9-11-88 బుధవారము ఆశ్వయుజ అమావాస్యా దీపావళి అమావాస్యా ధన లక్ష్మీ పూజా కేదారేశ్వర వ్రతారం భస్నానదానాయుక్తా మా వాస్యా అష్ట వార్షిక పితృతృప్తి.

Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

10-11-88 గురువారము కార్తిక శు॥ పాడ్యమి కార్తీక స్నాన ప్రారంభము మంగళమాలికా బల్యుత్సవము, గోపూజ, ఆకాశదీపం.

11-11-88 శుక్రవారము కార్తిక శు॥ విదియ, యమ ద్వితీయ, భగినీహస్త భోజనం

12-11-88 శనివారము కార్తిక శు॥ తదియ త్రిలోచన గౌరీ వ్రతము

13-11-88 ఆదివారము కార్తిక శు॥ చతుర్థి నాగ చతుర్థి

14-11-88 సోమవారము కార్తిక శు॥ పంచమి ప్రతికార్తిక సోమవారము మధ్యాహ్నం శ్రీ శృంగేరి జగద్గురువులచే శ్రీ చంద్రమౌళీశ్వర విశేష పూజ జరుపబడును.

Soundaryalahari, (2 Cassettes)

and

Lalitha Sahasranama Stothram

(one cassette)

Music Rendered By

Smt. C. Sundaramma

Available At :

Sri Sankar Mutt,
Nallakunta; Hyderabad

and

H. No. 3-6-462/1, Street No. 5
Himayatnagar, Hyderabad
Contact Phones : 67964 or 67783

Printed and Published by M. V. Seshagiri, at Sringeri Sankara Mutt, University Road Nallakunta Hyderabad - 500 044,
Printed at Sri Lakshmi Venkateswara Press Himayatnagar Hyderabad : Editor T, Harihara Sarma
Sri Vidyabharathi Book Centre, Sringeri

CC-O. In Public Domain. Digitized by eGangotri

శ్రీజగద్గురు మహాసన్నిధానము వారి వార్షిక వర్ధంతి మహోత్సవము

శ్రీ శంకర భగవత్పాదులచే సనాతన ధర్మ సంరక్షణకై చతుర్దిక్కులందు స్థాపించబడిన చతురామ్నాయ పీఠములందు ఆది పీఠమై, యజుర్వేద సంకేతమైనటువంటి 'తస్యయజుర్వేదశిరః' అనుశ్రుతి ప్రమాణముచే శిరః ప్రధాన పీఠమై, అవిచ్ఛిన్న గురు పరంపరా విద్యా మానమై ప్రకాశించుచున్నది దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదాపీఠము. శ్రీ శృంగేరి జగద్గురువులు శ్రీ శంకర భగవత్పాదులని సేవింపబడవలెనని మతామ్నాయ శాసనము చెప్పుచున్నది. అందువలన శ్రీ శృంగేరి జగద్గురువుల పట్ల ప్రత్యక్షముగా కృతజ్ఞతా భావమును ప్రదర్శించుట మన కర్తవ్యము.

శ్రీ శృంగేరి పీఠమును తేజోభరితము చేయుచున్న శ్రీ జగద్గురు అభినవ విద్యాతీర్థ మహాస్వామి చరణులకు విభవ ఆశ్వయుజ బ॥ చతుర్దశి మంగళవారం (8-11-1988) 72 వ జన్మదినమగు చున్నది. ఆనాడు శ్రీ శంకరకృప పాఠకుల తరపున శ్రీ చరణులకు యథాపూర్వముగా పాదపూజ చేయబడును. పాఠకులు తమ తమ విరాళములను (రు. 10/- తక్కువ కాకుండా) ప్రకాశకుని చిరునామాకు పంపగోరుచున్నాము.

యమ్. వి. శేషగిరి
శ్రీశంకరకృపా ప్రకాశకులు
1-2-1130/19/1/3.
న్యూనల్లకుంట, హైదరాబాదు-44

Sri Vidyabharathi Book Centre, Sringeri

Regd. No. 17726/59 R/HSE 488 SRI SANKARA KRUPA
CC-O. In Public Domain. Digitized by eGangotri

OCTOBER 1988

To

.....

.....

.....

.....

శ్రీగురుభ్యో నమః
గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః
గురుస్సాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీగురవేనమః

ORIENT CEMENT

Prop: ORIENT PAPER & INDUSTRIES LTD.

P.O. DEVAPUR CEMENT WORKS
504 218 (AP)
Dist. Adilabad, Andhra Pradesh

Phone : 22
Devapur/Bellampalli Exch.

Gram : ORCEM
Mancherial

P. N. MAHESHWARI
VICE-PRESIDENT

If undelivered please return to :
Shri M. V. SESHAGIRI
Publisher : Sri Sankara Krupa,
H. No. 2-2-1130/19/1/3. New Nallakunta, Hyderabad-44.
Sri Sringeri Shankara Math Book Centre, Sringeri